క్లుప్తంగా

అబ్దుల్ కలాం జయంతి



నివాళి అర్పిస్తున్న నాయకులు

కోరుట్లటౌన్: పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ఆదివారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అధ్యక్షుడు చెన్నా విశ్వనాథం, సుతారి రాములు, మల్లేశం, మహేశ్, లింగం, గంగమణి తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధాశ్రమానికి విరాళం



విరాళం అందజేస్తున్న చంద్రయ్య దంపతులు

జగిత్యాలజోన్: జిల్లా కేంద్రంలోని శివగాయత్రి అనాథ వృద్ధాశ్రమానికి ఆదివారం దాతలు రూ.16 వేల విరాళాన్ని ఆశ్రమ నిర్వాహకుడు సూరజ్ శివశంకర్‌కు అందజేసారు. పట్టణంలోని కృష్ణానగర్‌కు చెందిన రిటైర్డ్ టీచర్ మామిడాల చంద్రయ్య–పాపవ్వ దంపతులు రూ.16వేలు, శివ వీధికి చెందిన ఎల్ఐసీ రిటైర్డ్ ఉద్యోగి సామ ప్రసాద్ రూ.4 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రయ్య దంపతులు మాట్లాడుతూ, తాము జీవించినంత కాలం ఆశ్రమానికి ఏటా రూ.12 వేల చొప్పున విరాళం అందజేస్తామని ప్రకటించడంతో ఆశ్రమ నిర్వాహకుడితో పాటు సభ్యులు బాపురెడ్డి, సత్తయ్య ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మామిడాల శ్రీనివాస్, శ్రీలత, ఆద్య, దీక్ష పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న యువకులు

మెట్‌పల్లిరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం ప్రయోగ్ ఇల్లు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. వెల్లుల, బండలింగాపూర్, విట్టంపేట, జగ్గసాగర్ గ్రామాలకు యువకులు సైకిళ్లపై ర్యాలీగా వెళ్లి ఓటు ఆవశ్యత గురించి ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేయించారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రెటరీ ముత్తయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ రక్తదానం చేయాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న లయన్స్ బాధ్యులు

మల్లాపూర్: రక్తదానం మహా దానమని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు కనుక సంజీవ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రక్తదానం, నేత్రదానం కరపత్రాలను రీజనల్ చైర్మన్ శివ శ్రీనివాస్‌తో కలిసి ఆవిష్కరించారు. నేటి సమాజంలో రక్తహీనత, డెంగీ, చికెన్‌గున్యా వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు అత్యవసర పరిస్థితులలో రక్తదానం చేసి వారి ప్రాణాలను కాపాడుతున్న దాతల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. నేత్రదానం చేసేందుకు యువత ముందుకురావాలని కోరారు. రుద్ర రాంప్రసాద్, ముత్యాల రమేశ్, మార్గం రాజేశ్వర్, ఎండీ.రఫీ, మోర సతీశ్, పుప్పాల మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన కార్యవర్గం



ఎన్నికైన కార్యవర్గం

మేడిపెల్లి: కాంగ్రెస్ నేతలు పొన్నం ప్రభాకర్, ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మేడిపెల్లి మండల కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మండల అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి తెలిపారు. ఉపాధ్యక్షులుగా మార్గం నర్సారెడ్డి, కుంట శంకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీపతి దామోదర్, పెటిరి లక్ష్మణ్, కార్యదర్శి బలగం రాజేశ్, కుందూరి చిరంజీవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు సాయిని గంగారెడ్డి, అధికార ప్రతినిధి నాగారాజు, బీసీసెల్ అధ్యక్షుడు మ్యాదం వినోద్, ఎస్సీసెల్ అధ్యక్షుడు మ్యాదరి లాజర్, మైనార్టీసెల్ అధ్యక్షుడు అన్వర్, కిసాన్‌సెల్ అధ్యక్షులు రాజశేఖర్, రాజన్న, సోషల్ మీడియా అధ్యక్షులుగా లక్ష్మీనర్సయ్య, జక్కుల రాజేశ్ నియమించారు. వచ్చే ఎన్నికల్లో ఆది శ్రీనివాస్‌ను గెలిపించాలని భీమారం మండలం ఓడ్యాడ్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

దేవీ వైభవం



మల్లాపూర్: సంగెం–శ్రీరాంపూర్‌లో కొలువుదీరిన అమ్మవారు



ఇబ్రహీంపట్నం: వేములకుర్తిలో దుర్గాదేవికి పూజలు చేస్తున్న భక్తులు



కోరుట్లటౌన్: జ్ఞానసరస్వతి ఆలయంలో అమ్మవారు

జగిత్యాలటౌన్/పెగడపల్లి/ఇబ్రహీంపట్నం/సారంగాపూర్/రాయికల్/బుగ్గారం/మల్లాపూర్/మెట్‌పల్లి/జగిత్యాలరూరల్/వెల్గటూర్/కథలాపూర్/కోరుట్ల/కోరుట్లటౌన్: దసరా శరన్నవరాత్రోత్సవాలు ఆదివారం జిల్లావ్యాప్తంగా ఆయా ఆలయ కమిటీలు, నిర్వహణ కమిటీల ఆధ్వర్యంలో వైభవంగా ప్రారంభమయ్యాయి. దుర్గాదేవి విగ్రహాలను శోభాయాత్రగా మండపాల వద్దకు తీసుకొచ్చారు. తొమ్మిది రోజుల పాటు ఘనంగా పూజలు అందుకోనున్న దుర్గామాత విగ్రహాలను అత్యంత భక్తిశ్రద్ధలతో అందంగా అలంకరించిన మండపాలలో ప్రతిష్ఠించారు. మహిళలు, భక్తులు, చిన్నారులు, యువత ప్రత్యేక పూజలు చేశారు.



కథలాపూర్: దుర్గాదేవి ఊరేగింపులో భక్తులు



పెగడపల్లి: పూజలు చేస్తున్న భక్తులు



బుగ్గారం: ధర్మపురిలో..



జగిత్యాలటౌన్: మంగళహారతులతో భక్తులు



జగిత్యాలరూరల్: సోమన్‌పల్లిలో..



రాయికల్: అల్లీపూర్‌లో..



జగిత్యాలటౌన్: శోభాయాత్రగా వస్తున్న అమ్మవారు



కోరుట్ల: దుర్గాదేవి అలంకరణలో చిన్నారులు



సారంగాపూర్: దుబ్బరాజన్న ఆలయంలో ఎదుర్కోలు



మెట్‌పల్లి: త్రిశక్తి ఆలయంలోకి అమ్మవారి విగ్రహాన్ని తీసుకవస్తున్న భక్తులు



జగిత్యాలటౌన్: పోతురాజుల విన్యాసం



వెల్గటూర్: పాశిగామలో..

కట్టు, బొట్టు సనాతన సంస్కృతిలో భాగం

జగిత్యాలటౌన్: కట్టుబొట్టు, తాళి బొట్టు సనాతన సంస్కృతిలో భాగమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి అన్నారు. జిల్లా కేంద్రంలోని చాణక్య హైస్కూల్‌లో ధర్మజాగరణ అర్చక పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ దేవాలయ అర్చక శిక్షణ తరగతుల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అర్చక శిక్షణ కార్యక్రమం ఓ ధర్మ యజ్ఞమని, నేడు నాటే చిన్న విత్తనం మహా వృక్షమై మన సంస్కృతిని కాపాడుతుందన్నారు. ధర్మ జాగరణ కరీంనగర్ విభాగ సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్ అన్నెడి మనోహర్‌రెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రావణి

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

కథలాపూర్: మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కథలాపూర్‌లో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యపై రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. కార్యక్రమంలో నాయకులు ఏజీబీ మహేందర్, ముదాం రవి, మంతెన రాజేందర్, తోట రాకేశ్, చిన్న దేవయ్య, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్షమాపణ చెప్పాలి

వెల్గటూర్: మున్నూరు కాపులకు రేవంత్‌రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని వెల్గటూర్ మండల మున్నూరు కాపు సంక్షేమ సంఘం నేతలు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. మండల గౌరవ అధ్యక్షుడు బూసర్తి గంగారాం, కుమ్మరి వెంకటేశ్, కొత్త సత్తయ్య, మోతె గంగారాం, కస్తూరి రమేశ్, తిరుమలేశ్, భీమయ్య, సహదేవ్, శ్రీహరి, శ్రీను, మల్లయ్య, హరీశ్, రాజేందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: నిరసన తెలుపుతున్న నాయకులు

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

పెగడపల్లి: రానున్న ఎన్నికల్లో మంత్రి ఈశ్వర్‌ను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఆదివారం మండలంలోని నందగిరి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. నారెడ్డి రాజిరెడ్డి, లక్ష్మీరాజం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లిలో..

మేడిపెల్లి: బీఆర్ఎస్ తొలి ప్రచారంలో భాగంగా మండలంలోని కట్లకుంట గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జెడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు, అంగడి ఆనంద్, రావు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



కట్లకుంటలో ప్రచారం చేస్తున్న నాయకులు

సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో స్వచ్ఛత సేవలు

జగిత్యాలటౌన్: భగవాన్ శ్రీసత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో శ్మశానవాటికల్లో స్వచ్ఛత సేవలు నిర్వహించారు. సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా చేపడుతున్న స్వచ్ఛత నుంచి దివ్యత్వం వరకు అనే కార్యక్రమంలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సత్యహరిశ్చంద్ర శ్మశానవాటికలో సభ్యులు చెత్తా చెదారం తొలగించారు. ఈ సందర్భంగా సేవాసమితి జగిత్యాల శాఖ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూ, సత్యసాయిబాబా దివ్య అనుగ్రహంతో స్వచ్ఛత కార్యక్రమం నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ కన్వీనర్ లక్ష్మీనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.



శ్మశానవాటికను శుభ్రం చేస్తున్న సభ్యులు

గాయత్రీ బ్యాంకుకు 15వ సారి అవార్డు

జగిత్యాల: జగిత్యాల గాయత్రీ బ్యాంక్ జాతీయస్థాయిలో వరుసగా 15వ సారి ఉత్తమ కోఆపరేటివ్ బ్యాంక్‌గా ఎంపికైనట్లు సీఈవో శ్రీనివాస్ తెలిపారు. బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ వారు ప్రకటించిన ఫ్రాంటియర్స్ ఇన్ కో ఆపరేటివ్ బ్యాంకింగ్ అవార్డ్స్ 2023 మీడియం బ్యాంక్స్ కేటగిరీలో అవార్డును ఎంపిక చేసినట్లు తెలిపారు.



అవార్డు స్వీకరిస్తున్న బ్యాంకు బాధ్యులు

బీజేపీ రైతు పక్షపాతి

జగిత్యాలటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, కిసాన్ సమ్మాన్ యోజన కింద అన్ని సబ్సిడీలు కలిపి ఏటా ఎకరానికి రూ.24,632 ఇస్తుంటే, అన్ని సబ్సిడీలు ఎత్తేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరానికి ఏడాదికి పదివేలు మాత్రమే ఇచ్చి అంతా తామే చేస్తున్నట్లు రైతులను మభ్యపెడుతున్నారని భోగ శ్రావణి విమర్శించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కమల నిలయంలో మాట్లాడారు. ఎంపీ అరవింద్ హామీ మేరకు పసుపుబోర్డు ఏర్పాటు చేశామని, రాష్ట్రంలో అధికారంలోకి రాగానే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించి రైతులకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పట్టణ అధ్యక్షుడు వీరబత్తిని అనిల్‌కుమార్, నలువాల తిరుపతి, సుంకెట దశరథరెడ్డి, ముద్దం రాము, సిరికొండ రాజన్న, ఆముద రాజు తదితరులు ఉన్నారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న గంగాధర్

కోరుట్లరూరల్: తెలుగు రాష్ట్రాల ఓబీసీ సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన జవ్వాజి గంగాధర్ నియమితులయ్యారు. ఓబీసీ సమాఖ్య ప్రతినిధుల సమావేశం ఆదివారం హైదరాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా గంగాధర్‌కు జాతీయ అధ్యక్షుడు కే.కోటేశ్వర్‌రావు నియామకపత్రం అందజేశారు.

మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయాలి

మెట్‌పల్లి: ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి గంగోని క్రాంతి కోరారు. ప్రభుత్వ మద్దతు ధర రూ.2,090 ఉంటే, బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు రూ.1,900 మించి చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడాన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వృథాగా పోతున్న భగీరథ నీళ్లు

కోరుట్లరూరల్: పట్టణంలోని జాతీయ రహదారిపై మురళీకృష్ణ ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన మిషన్ భగీరథ నల్లాకు ట్యాప్ లేకపోవడంతో నీళ్లు వృథాగా పోతున్నాయి. దీంతో రోడ్డు బురదమయంగా మారింది. మున్సిపల్ అధికారులు ట్యాప్ బిగించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నల్లాపైప్ నుంచి వృథాగా పోతున్న నీరు

దుర్గాదేవికి మహిళా సంఘాల లడ్డూ



తయారు చేసిన లడ్డూతో శ్యామల

జగిత్యాలరూరల్: దేవి నవరాత్రి ఉత్సవాలకు జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ గ్రామానికి చెందిన స్వశక్తి సంఘ సభ్యురాలు, ధనలక్ష్మి హోం ఫుడ్స్ నిర్వాహకురాలు భారతపు శ్యామల 21 కిలోల లడ్డూ తయారు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జగిత్యాల పట్టణంలోని దేవి నవరాత్రోత్సవాలకు ఓ దాత ఈ లడ్డూను తయారు చేయించారని చెప్పారు. ఈ సందర్భంగా మహిళను పలువురు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

మల్యాల: మండలంలోని లంబాడిపల్లి గ్రామంలో ఆదివారం బచపన్ ప్రయాస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 350 మందికి పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. సర్పంచ్ కట్కూరి తిరుపతి, మిల్కూరి గంగారెడ్డి, శ్రీరాం మొండయ్య, అంజిమామా తదితరులు పాల్గొన్నారు.

చల్‌గల్‌లో..

జగిత్యాలరూరల్: మండలంలోని చల్‌గల్ గ్రామంలో అభయ చారిటేబుల్ ట్రస్ట్ ఆస్పత్రి ఆధ్వర్యంలో డాక్టర్ తిరుపతి ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దాదాపు 200 మందికి పరీక్షలు నిర్వహించి రూ.50 వేల విలువగల మందులు పంపిణీ చేశారు. కప్పల శ్రీకాంత్, సామ సునీల్, గుడికందుల మహేశ్, విష్ణు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

మల్యాల: మండలంలోని పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరగా, పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సర్వాపూర్ ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, కొత్తపల్లి గ్రామానికి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, పాక్స్ చైర్మన్ రాంలింగారెడ్డి, అల్లూరి రాజేశ్వర్‌రెడ్డి, ఆకుల నగేశ్, కాటిపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దూస వెంకన్న పాల్గొన్నారు.

అంబరాన్నంటిన బీఆర్ఎస్ సంబురాలు



పెగడపల్లి: సంబరాల్లో బీఆర్ఎస్ నాయకులు

పెగడపల్లి/మెట్‌పల్లి/కోరుట్లరూరల్/మల్యాల/మల్లాపూర్/గొల్లపల్లి/వెల్గటూర్: బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేయడాన్ని హర్షిస్తూ ఆదివారం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. పెగడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన సంబరాల్లో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, వెంకన్న, నాయకులు పాల్గొన్నారు. మెట్‌పల్లిలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ పూదరి సుధాకర్, నల్ల తిరుపతిరెడ్డి, కోరుట్ల పరిధిలో ఎంపీపీ తోట నారాయణ, జెడ్పీటీసీ దారిశెట్టి లావణ్య, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేష్, గుగ్గిళ్ల సురేష్‌గౌడ్, మల్యాల మండల పరిధిలో మండలాధ్యక్షుడు జనగం శ్రీనివాస్, మిట్టపల్లి సుదర్శన్, రాంలింగారెడ్డి, శివ, శ్రీనివాస్, త్రినాథ్, నూకపల్లి పాక్స్ చైర్మన్ బోయినపల్లి మధుసూదన్‌రావు, అరుణ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, తిరుపతిగౌడ్, మహేశ్, కొండయ్య, గంగారెడ్డి, శంకర్‌రావు, లింగయ్య, రవి, శంకర్ నందగౌడ్, మల్లాపూర్ మండలంలోని అధ్యక్షుడు తోట శ్రీనివాస్, బైరి రవికుమార్‌యాదవ్, దేశెట్టి నాగేశ్, బైరి రాకేశ్ యాదవ్, కుడుముల గణేశ్, గురిజేల లక్ష్మీనారాయణ, గంధం రమేశ్, లోక రవి, రాజేశ్, మద్దెల స్వామి, నూర రాము, మెండె లక్ష్మణ్, కొక్కు అశోక్, హరీశ్, మండల తిరుపతి, గాజుల గంగాధర్, గొల్లపల్లి మండల కేంద్రంలో ఎంపీపీ నక్క శంకర్, జెడ్పీటీసీ జలేంధర్, ఆవుల సత్యం, కాంపెల్లి హన్మండ్లు, మాధవరావు, కనుకుంట్ల లింగారెడ్డి, బొల్లం రమేశ్, బోయపోతు గంగాధర్, నవ్వ తిరుపతి, వెల్గటూర్ మండల కేంద్రంలో ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, మండల అధ్యక్షుడు రాంచంద్రం, జగదీశ్వర్, జూపాక కుమార్, పాడేటి రవి, తిరుపతి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



మల్యాల మండలంలో..

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

మల్లాపూర్: ప్రజల ఆశీస్సులతో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు సురభి నవీన్‌కుమార్ అన్నారు. ఆదివారం మండలంలోని ముత్యంపేటలో గడపగడపకూ బీజేపీ కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కుటుంబ పాలనతో రాజకీయ వ్యవస్థను నాశనం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, సీనియర్ నాయకుడు అనిల్, మండల అధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గున్నాల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

కథలాపూర్: మండలంలోని చింతకుంటకు చెందిన బోదాస్ హరికృష్ణ అక్రమంగా నాటుసారా విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై కిరణ్‌కుమార్ ఆదివారం తెలిపారు. పోలీస్ సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా హరికృష్ణ నాటుసారా విక్రయిస్తూ కనిపించారు. 4 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బెల్టుషాపులపై దాడులు

సారంగాపూర్: ఎన్నికల నిబంధనల మేరకు పోలీసులు ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నారనే అనుమానంతో సోదాలు నిర్వహించారు. అర్పపల్లి గ్రామంలో ఓ బెల్ట్‌షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు చేసి 15 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు.